నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని చినకుదమ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. 11కె.వి గెడ్డతిరువాడ ఫీడర్ లైను కింద మరియు రోడ్డు ప్రక్కన ఉన్న చెట్లను తొలగించుట జరుగు తుందని ఆయన తెలిపారు. దీనివలన కుందర తిరువాడ, ఇటిక, గదబవలస, నీచుకవలస, గెడ్డతిరువాడ, అంకవరం, తురకనాయుడు వలస గ్రామాల విద్యుత్ వినియోగదారులు ప్రజలు సహకరించాలని కోరారు.

వేటకు వెళ్లి పెద్ద గేడ్డలో మత్స్యకారుడు గల్లంతు

గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండలం కోటికి పెంట పంచాయతీ, కోడి కాలవలస గ్రామం నకు చెందిన జన్ని బాలరాజు,(37) చేపల వేటకు వెళ్ళి పెద్దగడ రిజర్వాయర్లో బుధవారం ఉదయం కూడా చేపల వేటకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకి ఫిర్యాదు చేశారు. ఆమేరకు ఎస్ఐ వెంకట సురేష్ కేసు నమోదుచేసి సంఘటన స్థలం చేరుకొని గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు మృతుదు బాలరాజు ఆచూకీ కోసము గాలింపు చర్యలు కొనసాగించినట్లు ఎస్సై వెంకట సురేష్ విలేకర్లకు తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప వేదిక లోగోను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజా సంకల్ప వేదిక లోగోను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. నిత్యము ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపజేయడం ప్రజాసంకల్ప వేదిక ముఖ్య ఉద్దేశం. విద్య వైద్యం పర్యావరణం రంగాలలో సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో చేసి, ప్రజల సమస్యలను గుర్తించి అధికారులకు దృష్టికి తీసుకు వెళ్లడం మా ప్రధాన బాధ్యతఅని పార్వతీపురం మన్యం జిల్లా ప్రజా సంకల్ప వేదిక జిల్లా ఇన్చార్జి బోగి .శ్రీనివాసరావు , సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు. మారిశెట్టి ఆనందరావు కలెక్టర్ కి తెలియపరిచారు. వారి ఆధ్వర్యంలో, మెమో రాండము ఇస్తూ ,జిల్లా కలెక్టర్. శ్యామ ప్రసాద్ వారిచే ప్రజా సంకల్ప వేదిక లోగోను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా సంకల్ప వేదిక వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రాధిక కార్యదర్శి కృపాకర్ ,ప్రభాకర్ రావు ,రంగారావు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణ చట్టాలు రద్దు చేయాలి

అమరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

పార్వతీపురంలో వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-బెలగాం : విద్యుత్ సంస్కరణ చట్టాల అమలుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ ఆదానీలకు ప్రజల సంపదను అంటగట్టే ప్రయత్నం చేస్తుందని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యమానికి 25 ఏళ్లు నిండిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం పార్వతీపురం సుందరయ్య భవనం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమరుల త్యాగాల స్ఫూర్తికై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆగస్టు 28వ తేదీన బషీరాబాద్ వద్ద పెంచిన విద్యుత్తు చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం పోలీసులతో జరిపించిన తుపాకీ కాల్పులలో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి వీర మరణం పొందారని, ఆనాటి నుండి ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ విద్యుత్ సంస్కరణలో మార్పులు పెరుగుతూనే వచ్చాయని, ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారాలు వేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. నేటి టిడిపి ప్రభుత్వం ఉచిత విద్యుత్తు, సబ్సిడీలు పూర్తిగా రద్దు చేసి ఎన్నికల బాండ్ల కొరకు అంబానీ ఆదానీలకు స్మార్ట్ మీటర్ల రూపంలో యూనిట్కి 60 పైసలు ఉన్న విద్యుత్ ఛార్జిని రూపాయికి పెంచుతూ ప్రజల సంపదను చౌకగా అందిస్తున్నారన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గించే ప్రక్రియ ఉన్నప్పటికీ, ఆదాని శిరిడి సాయి కార్పొరేట్ కంపెనీలకు మీటర్లు అప్పగించి విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయమని మండిపడ్డారు. టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి ఒకగూటి పక్షులేనని అంబానీ ఆదానీలపై ఈగ వాలనివ్వకుండా కంటికి రెప్పలా కాపాడే కాపలాదారులుగా ఉన్నారని విమర్శించారు. నేటి విద్యాశాఖ మంత్రి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వీలు లేదని చెప్పారని, ఇప్పుడు మీటర్లు పెట్టడానికి అంగీకరించడం సిగ్గుచేటన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల నుండి దోచుకోవడానికి టిడిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, స్మార్ట్ మీటర్లపై జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరిచేందుకు మీటర్లు తిరస్కరించేందుకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీను నాయుడు, భాస్కరరావు, సిపిఐ జిల్లా నాయకులు ఆర్.వి.ఎస్ కుమార్, సింహాద్రి దుర్గారావు, సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ లిబరేషన్ నాయకులు పి. సంగం, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ నాయకులు బి. సూరయ్య, గిరిజన సంక్షేమ సంఘం రంజిత్ కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, ఎం. ఉమామహేశ్వరి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు రెడ్డి వేణు, వి. చిన్నంనాయుడు, ఎపి రైతు సంఘం నాయకులు పక్కి రవీంద్ర, పి. అప్పారావు, సంత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడికి, పాఠశాలకు వెళ్లే రహదారి సరిలేక విద్యార్థులు నానా అవస్థలు

విశాలాంధ్ర-బలిజిపేట : మండలం పొగాకు రావివలస గ్రామానికి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు, అంగన్వాడీ కేంద్రంకి ఈ గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు, పిల్లలు వెళ్లాలంటే చాలా అవస్థలు పడుతున్నారు.అస్తవ్యస్తంగా ఉన్న ఈ రోడ్డులో గ్రామంలో ఉన్న ప్రజలు కూడా ఇదే రోడ్డు వెంబడి వ్యవసాయం చేసుకునేందుకు వెళుతుంటారు. గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం మా గ్రామంలో సిసి రోడ్లు కొన్ని వీధులలో కొంతవరకు మాత్రమే వేసి చేతులు దులుపుకున్నారు. మేము గత కొన్నాళ్లుగా ప్రజాప్రతినిధులను కూడా పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా సరే మా గ్రామ అభివృద్ధి గురించి పట్టించుకునే నాథులు లేరు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మా గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లకు సిసి రోడ్లు మంజూరు చేయాలని, అలాగే గ్రామంలో తాగునీటి సరఫరా అరకొరగా కొన్ని ప్రాంతంలో మాత్రమే ఇస్తున్నారు కావున, అన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.

ఈదురుగాలులకు నేలకొరిగిన మొక్కజొన్న

విశాలాంధ్ర-మక్కువ:మండలంలోని చప్పబుచుంపేట పంచాయతీ మూకవలస రెవెన్యూ గ్రామం పరిధిలో రైతు పాలవలస ప్రశాంత్ కు చెందిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. ఇటీవల తుఫాను కారణంగా ఈదురు గాలులకు పంట మొత్తం నేలమట్టం అయింది కొద్ది రోజుల లో చేతికి అందాల్సిన పంట తీవ్ర నష్టానికి గురికావడంతో రైతు లబోది ఇవ్వమంటున్నాడు. సుమారు ఆరు ఎకరాల పరిధిలో నాటిన మొక్కజొన్న పంట యావత్తు నేలకొరిగి పోవడంతో తీవ్ర నష్టం వాటిలిందని ఆవేదన చెందుతున్నాడు. సుమారు 4 లక్షల వరకు నష్టపోయామని ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల కేంద్రమైన జియ్యమ్మవలస కు చెందిన పెద్దింటి సూర్యనారాయణ (45) గురువారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంటన్నర సమయంలో తన అత్త తోడల్లుడు కుమారుడు చెన్నై నుండి ట్రైన్ కు వస్తున్నారని వారిని తీసుకు రావడానికి పార్వతీపురం వెళుతుండగా ఐటీడీఏ పార్కు కు సమీపాన రహదారిపై గుండెల్లో నొప్పి వస్తుందని తాను వెళుతున్న స్కూటీను పక్కనపెట్టి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. మృతి చెందిన సూర్యనారాయణకు భార్య గౌరమ్మ, కుమారుడు సాయి, కుమార్తె ఆషా ఉన్నారు. ఈయన తన స్వగ్రామమైన రామినాయుడు వలస నుండి గత 20 ఏళ్ల క్రితం జియ్యమ్మ వలస తన అత్తగారి ఊరైన జియ్యమ్మ వలస లోనే నివాసం ఉంటూ కట్టు పని మేస్త్రి గా పనులు చేసుకుంటా జీవనం కొనసాగిస్తూ అందరతో కలిసి మెలిసి ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు.

రైలు ఢీకొని రైల్వే ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని నింగనావురం పంచాయతీ తుమ్మల దత్తవలస గ్రామానికి చెందిన బంకపల్లి సత్యనారాయణ (45) రైల్వే ట్రేక్ మెయింటెనెన్స్ నాలుగవ తరగతి ఉద్యోగి ఈనెల 26న కాకినాడ జిల్లా సామర్లకోట రైల్వే బైపాస్ లైను క్యాబిన్ వద్ద విధులు నిర్వహిస్తుండగా ఆ సమయంలో 18463 నంబర్ గల ప్రశాంతి ఎక్స్ప్రెస్ ఢీకొని సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈయన గతంలో మిలట్రీలో పనిచేసే ఉద్యోగ విరమణ అనంతరం రైల్వే ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. దుర్ఘటన అనంతరం మృతుని కుటుంబానికి సమాచారం అందించిన రైల్వే పోలీసులు మృతదేహాన్ని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి శవపంచనామా నిర్వహించి అనంతరం మృతదేహాన్ని బుధవారం తన స్వగ్రామమైన తుమ్మల దత్తి వలస గ్రామానికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతునికి భార్య సంధ్యారాణి కుమారుడు నాని, కుమార్తె శశి తో పాటు తల్లిదండ్రులు బంకపల్లి రాములు, రేగాలమ్మ ముగ్గురు అక్క చెల్లెలు ఉన్నారు . కుటుంబ పెద్దయిన సత్యనారాయణ మృతితో కుటుంబమంతా తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. విశాద వార్తతో తుమ్మల దత్తివలస గ్రామం శోఖసంద్రంలో మునిగిపోయింది

భార్యను చంపి భర్త పరార్

విశాలాంధ్ర-సాలూరు: మద్యానికి బానిసైన భర్త తన భార్యను హత్య చేసి పరారయ్యాడు. పట్టణ సిఐ అప్పల నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాయల రామ కృష్ణ త్రివేణి దంపతులు స్థానిక దుగ్గాన వీధిలో నివసిస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.బుధవారం రాత్రి చిన్న కుమారుడు మహీధర్ తన తల్లి ఇంటిలో నేలపై పడి ఉండడాన్ని గమనించి కాకినాడలో ఉన్న తన అన్న ఆదిత్యకు ఫోన్ చేసి చెప్పగా, వెంటనే పెద్దమ్మకి చెప్పాలని అన్న సూచించాడు. వాళ్లు వచ్చి చూసి నేలపై పడివున్న త్రివేణిని ఆసుపత్రిలో చేర్చారు, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించటం జరిగింది. దీనితో విషయం తెలుసుకున్న ఆదిత్య సాలూరు వచ్చి తల్లి మృత దేహాన్ని చూసి పోలీసులకు పిర్యాదు చేసాడు, ఇటీవల తన తండ్రి మద్యానికి బానిసయ్యాడని, బుధవారం మద్యం కోసం తన తల్లిని డబ్బులు అడిగి ఆమె ఇవ్వకపోవడంతో మెడను తాడు లేదా వైరుతో లాగి చంపి పరారయ్యాడని పిర్యాదులో పేర్కొన్నాడు. ఆమేరకు పట్టణ సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

- నాడు చందాలు పోగేశారు... నేడు శ్రమదానం చేస్తున్నారు

విశాలాంధ్ర-సాలూరు: సాలూరు మండలంలో గిరిశిఖర పంచాయతీ అయిన కొదమ పంచాయతీలోని ఒక కుగ్రామం చింతామల. గతంలో చింతామల గ్రామ గిరిజనులు తమ గ్రామానికి రోడ్డును తామే స్వయంగా చందాలు పోగేసి చదును చేసుకొని తాత్కాలిక రహదారిని నిర్మించారు. ఒడిషా రాష్ట్రం లోని సబుకుమరి కూడలి నుండి చింతామల గ్రామానికి సుమారు మూడుకిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ దూరానికి తాత్కాలిక రహదారిని నిర్మించుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ తాత్కాలిక రహదారి పూర్తిగా పాడైపోయింది. దీనితో ఆ మార్గం గుండా వాహన రాకపోకలకు కొనసాగేందుకు వీల్లేని పరిస్థితి దాపురించింది.ఐదేళ్ల క్రితం చందాలు పోగేసి రహదారి నిర్మాణం చేపట్టిన వార్త పత్రికలు,ప్రసార మాధ్యమాల ద్వారా బాహ్య ప్రపంచానికి తెలిసింది. ఈ తరుణంలో సినీ నటుడు సోనూసూద్ చింతామల గ్రామ గిరిజనులను అభినందిస్తూ చింతామల గిరిజనులు ఎంతోమంది గిరిజనులకు ఆదర్శంగా నిలవడమే కాకుండా ప్రస్తుత సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని ట్వీట్ చేయడమే కాకుండా చింతామల గ్రామంలో పర్యటిస్తానని పేర్కొన్నారు. దీనితో అప్పటి ప్రభుత్వం హడావుడిగా 2020 సెప్టెంబరు లో ఒకకోటి అరవై మూడు లక్షల నిధులతో రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ చర్యతో సురక్షిత రహదారి కోసం ఎన్నాళ్ళ నుండో వేచి చూస్తున్న గిరిజనులు తమకష్టాలు తీరుతాయని ఆశపడ్డారు. సాక్షాత్తూ ఎమ్మెల్యే, ఐటీడీఏ పిఓలు వచ్చి భూమి పూజ చేసి యంత్రాలతో పనులను ప్రారంభించడం తో రోడ్డుకి మోక్షం కలిగిందని వారంతా నమ్మారు.కానీ గిరిజనుల ఆశలను వమ్ము చేస్తూ నాటి ప్రభుత్వం నిర్మించకుండా కాలయాపన చేసింది. తరువాత ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయిన తమ కష్టాలను తీరుస్తుందని గిరిజనులు ఎదురు చూశారు.గిరిజనుల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తూ గిరిశిఖర గ్రామాలకు సురక్షిత రహదారి నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని చెబుతున్న కూటమి ప్రభుత్వం తమ గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదంటూ గిరిజనులు వాపోతున్నారు. ప్రభుత్వం రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోక పోవడంతో విసుగుచెందిన గిరిజనులు ఎవరో రాకకోసం ఎదురు చూడకుండా శ్రమదానంతో తామే నిర్మించు కుందామని కంకణం కట్టుకున్నారు. గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకొని ఇంటికి ఒకరు చెప్పున 84 మంది ప్రతీరోజు రోడ్డు నిర్మాణంలో పాల్గొనాలని తీర్మానించుకున్నారు. దీనిలో భాగంగా మంగళవారం నుండి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు.బుధవారం వినాయక చవితి పండుగ అయినప్పటికీ గ్రామస్థులు రహదారి నిర్మాణ పనిలోనే నిమగ్నమై ఉన్నారు.తాత్కాలిక రహదారిని తాము పదేపదే నిర్మించుకుంటున్నప్పటికీ సురక్షిత రహదారి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించి తమ గ్రామానికి మేలు చేకూర్చాలని గ్రామంలో యువత బోడి, రామకృష్ణ, రాజు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అయినా మండలంలో అత్యంత ఎత్తులో ఉన్న కొదమ పంచాయతీలోని గిరిజన గ్రామలపై దృష్టి సారించి మౌలికవసతులు కల్పించాలని కోరుకుంటున్నారు.

ఘనంగా ప్రారంభమైన గణనాథుని వేడుకలు

విశాలాంధ్ర-జీకే వీధి : వినాయక చవితి పర్వదిన వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ, గ్రామాన, పురవీధులలో గణనాథుని విగ్రహాలు కొలువుదీరాయి. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రంపుల,పెదవలస, సంకాడ, జదుమూరు, రింతాడ, దుచ్చరపాలెం ఏబులం, జర్రిలా మొదలగు పంచాయతీలలోని గ్రామంలోని వినాయకుని విగ్రహాలను కొలువు తీర్చి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణపతి పప్పా మోరియా, జైజై గణేశా, జై కొడతా గణేశా అంటూ భక్తులు నినదించారు. నవరాత్రులు నిర్వహించే ఈ గణనాధుని వేడుకలను వీధి వీధిన భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భక్తులు గణేశుని ఆశీస్సులకై ప్రత్యేక అలంకరణతో పూజాదికాలు నిర్వహించి గణనాధుని ఆశీస్సులు పొందుతున్నారు.

పాముకాటుతో రైతు మృతి

విశాలాంధ్ర-కొమరాద : రాత్రి సమయంలో పొలం నీరు కడతామని వెళ్లి రైతు గుర్తుతెలియని పాము రైతుకు కాటు వేయడంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని గంగ రేగివలస గ్రామానికి చెందిన దాసరి తిరుపతి గత రెండు రోజులు క్రితం రాత్రి సమయంలో పొలం వెళ్లారు గ్రామాల్లో వచ్చి గ్రామస్తులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చికిత్స కోసం ఆసుత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రైతుకు పూర్తిగా ఒంటిలోకి విషం ఎకడంతో రైతుమృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

వాల్మీకి కుల ధ్రువీకరణ పత్రాల జారీ కోసం ఐటీడీఏ ముట్టడికి పిలుపు

విశాలాంధ్ర-రంపచోదవరం : ఏజెన్సీలో వాల్మీకి తెగకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ ఉండటాన్ని జిల్లా వాల్మీకి సంఘం ప్రతినిధులు తప్పు బట్టారు. ఈరోజు రంపచోదవరం లో ఆర్వీ ఫంక్షన్ హాల్లో జిల్లా వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు గొర్లె నారాయణ రావు మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాలు లేక పోవడం వల్ల ఎంతో మంది విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కు దూర మవుతున్నారని డిఎల్ఎస్సిలో అనేక కేసులు పెండింగ్ లో వున్నాయని గతంలో జిల్లా కలెక్టర్ ని కలువగా రెండు నెలల్లో సమస్యకు పరిస్కారం చూపాలని రంపచోదవరం ఐటీడీఏ పిఓని ఆదేశించారు. అయినా తమ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చెయ్యకుండా పిఓ నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై త్వరలోనే తమ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ముట్టడి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు సత్యనారాయణ, దూడ స్మిత్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-ముంచిగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలోగల బంగారుమెట్ట పంచాయితీలగల కుజబంగి జంక్షన్ వద్ద ముందస్తు సమాచారం మేరకు స్థానిక ముంచంగిపుట్టు ఎస్సై బృందం వాహనాలు తనిఖీ చేసిండగా బుధవారం సాయంత్రం ముంచిగిపుట్ మండలం కుజబంగి జంక్షన్ వద్ద సబ్ ఇన్స్పెక్టర్ జే రామ కృష్ణ గారికివచ్చిన ముందస్తు సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తూంతుడగా ఒక షిఫ్ట్ కార్ నంబర్ AP 30AG 5344 గల కారులో 31 కేజీల గంజాయి పట్టుబడటం జరిగిందారు ఎస్సై అందించిన వివరాలు ప్రకారం ఒడిశా నుండి విశాఖపట్నంలో తరలిస్తున్న ముగ్గురు ముద్దాయి లకు అదుపులో తీసుకుని వారి వద్ద నుండి 31 కేజీ ల విలువ 1,55,000/- మరియు మూడు సెల్ ఫోన్లు, 1000/- నగదు సీజ్ చెయ్యడం జరిగింది. వీరు ఆ గంజాయిని విశాఖపట్నంలో గంజాకి అలవాటు పడిన వ్యక్తులుకి అమ్ముతున్నట్లు తెలిపారు దీని పైస్థానిక స్టేషన్ లో కేసు నమోదు చేసి సెంట్రల్ జైల్ కి తరలించడం జరిగిందానారు.

పీఎం జన్మన్ గృహాల బిల్లుల త్వరగా మంజూరు చేయండి

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని పీఎం జన్మన్ గృహాల బిల్లులు త్వరితగతిన మంజూరు చేయాలని మండలంలోని హౌసింగ్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ను కలిసిన గూడెం కొత్త వీధి తెదేపా మండల అధ్యక్షుడు కొత్తూరు కొండలరావు మరియు సంకాడ పంచాయతీ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావులు కలిసి గృహ నిర్మాణాలు పరిస్థితిని, లబ్ధిదారుల గోడును తెలిపారు.పీఎం జన్మన్ పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరైనట్లయితే లబ్ధిదారులకు ఎంతో ఊరటగా ఉంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

మండల పరిధిలో నకిలీ తేనె విక్రయాలు

- మోసపోయి రోగాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్న వినియోగదారుడు

- నకిలీ తినే విక్రయాల దుకాణాలను తక్షణమే మూసివేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి కె. సింహాచలం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : పైన పటారం లోన లొటారం అన్న చందంగా నకిలీ తేనె విక్రయాలు మండల పరిధిలో జరుగుతున్నాయని సిపిఐ మండల కార్యదర్శి కె. సింహాచలం అన్నారు. మండల పరిధిలో గల ఆయా ప్రదేశంలో విక్రయిస్తున్న తేనెలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పంతేల చింత సమీపం, కురిడి రైల్వే గేటు, అరకు సంత బయలు సమీపాలలో నకిలీ తేనె విక్రయాలు జరుగుతున్నాయని చెప్పారు. నకిలీ తేనె విక్రయాల వ్యాపారస్తులు వినియోగ దారులకు బురిడీ కొట్టించి అధిక ధరలకు నకిలీ తేనె విక్రయాలు చేస్తున్నారని చెప్పారు. వినియోగదారులు వారి మాటలకు మోసపోయి స్వచ్ఛమైన తేనె అనుకొని కొనుగోలు చేసి వినియోగిస్తూ పలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన తేనె అనుకోని కొనుగోలు చేసి వినియోగిస్తే తీరా అసలు నిజం బయట పడిందని చెప్పారు. విక్రయిస్తున్న నకిలీ తేనేలు పైన మాత్రం స్వచ్ఛమైన తేనెల కనిపిస్తుందని వినియోగిస్తే తీరా పాకం పట్టిన పంచదార ఉంటుందని చెప్పారు. స్వచ్ఛమైన తేనె అని వినియోగదారులకు మభ్యపెట్టి నకిలీ తేనే లు అమ్మడం వల్ల వినియోగదారులు అధిక ధరలకు కొనుగోలు చేసి నష్టపోవడమే కాకుండా పలు రోగాల బారిన పడి ఆసుపత్రులకు పాలవుతున్న సంఘటనలు ఉన్నాయని ఆయన చెప్పారు. నకిలీ తేనె విక్రయాలు చేస్తున్నప్పటికీ కూడా మండల అధికారులు దృష్టి పెట్టకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నకిలీ తేనెలు విక్రయిస్తున్న వ్యాపరస్తులపై చర్యలు తీసుకొని నకిలీ తేనెల దుకాణాలు మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర ఆందోళన చేయక తప్పదని ఆయన హెచ్చరించారు.

జంగడి వలస గ్రామానికి ప్రయాణం నరకప్రాయం

- ఎవరికైనా కష్ట సాధ్యం.... పట్టించుకోని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం దుంబ్రిగూడ మండలం కురిడి పంచాయితీ జంగిడివలస గ్రామానికి ప్రయాణం ప్రతి ఒక్కరికి నరకప్రాయంగా మారింది.జంగిడి వలస గ్రామానికి సరి అయిన రహదారి మార్గం లేకపోవడంతో ఈ గ్రామానికి వెళ్లే ఉపాధ్యాయులు,గ్రామస్తులు, విద్యార్థులు,వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అనేక అగచాట్లు పడుతున్నారు.ముఖ్యంగా జంగిడి వలస గ్రామానికి వెళ్లాలంటే ఉపాధ్యాయులు,విద్యార్థులు సాహస యాత్ర చేయాల్సిందే.ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగించాల్సిందే. జంగిడి వలస గ్రామానికి వెళ్లాలంటే రెండు మార్గాలు ఉన్నాయి. అందులో ఒక మార్గం గుండా వెళ్లాలంటే పొంగి ప్రవహించే గడ్డ అడ్డు వస్తుంది. మరో మార్గం గుండా వెళ్లాలంటే రహదారి అధ్వానంగా ఉంటూ నడిచేందుకు వీలు లేక అత్యంత దుర్భర పరిస్థితులలో విద్యార్థులు,గ్రామస్తులు ప్రయాణం సాగించవలసిన దుస్థితి నెలకొంది.ఎటు చూసినా జంగిడి వలస గ్రామ ప్రయాణం నరకప్రాయమని చెప్పక తప్పదు.అయినప్పటికీ ఉపాధ్యాయులు తమ విధినిర్వహమే ప్రధాన బాధ్యతగా భావించి ఎన్నో కష్టాలు అనుభవించి జంగిడి వలస గ్రామానికి వెళుతున్నారు. అలాగే చిన్నారులు కూడా తమ విద్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రాణాలకు తృజించి చదివే పరమార్థంగా పాఠశాలకు వెళుతున్నారు. అయినప్పటికీ జిల్లా అధికారులు పాలకులు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, చిన్నారులు కష్టాలు ఎందుకు గుర్తించడం లేదో అర్థం కావడం లేదని పాత జంగిడివలస, కొత్త జంగిడివలస గ్రామస్తులు వాపోతున్నారు. తమ గ్రామ అభివృద్ధి పాలకులకు అధికారులకు పట్టదా అంటూ వారు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ప్రధానంగా వర్షాకాలంలో తాము పడుతున్న కష్టాలు వర్ణనతీతమని..తాము కష్టాలు పడిన అలవాటు చేసుకున్నామని కానీ గ్రామానికి వచ్చే ఉపాధ్యాయులు, చిన్నారులు, ఇతర శాఖల ఉద్యోగులు పడరాని పాట్లు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జంగిడివలస గ్రామ రహదారి అధ్వాన సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తదుపరి చర్యలు తీసుకోవాలని రెండు మార్గాలలో కూడా ప్రజలు సురక్షితంగా రవాణా సాగించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ముఖ్యంగా ఒక మార్గంలో మినీ వంతెన నిర్మించాలని మరో మార్గంలో రహదారి అభివృద్ధి పరచాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, నిర్వాదిక నిరాహార దీక్షలు కూడా నిర్వహిస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. మరి అధికారులు జంగిడివలస అధ్వాన రహదారి పై గ్రామస్తులు పడుతున్న కష్టాలు,ఉద్యోగుల వెతలు,చిన్నారుల అగచాట్లపై ఏవిధంగా స్పందిస్తారో ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.

ఆదివాసీల అడవి, భూమి, నీరు పర్యావరణం నాశనం చేయవద్దు

విశాలాంధ్ర-హుకుంపేట : బీహైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించవద్దు ఆదివాసుల అడవి, భూమి, నీరు పర్యావరణము నాశనం చేయవద్దని గురువారం మజ్జివలసలో జరిగిన ఆదివాసీ గ్రామసభ గర్జనలో తీర్మానం చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతగిరి మండలం పెదకోట, చిట్టంపాడు, గుజ్జెలి ప్రాంతంలో అదని, నవ యుగ ప్రైవేటు కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని మజ్జి వలస ఆది వాసీ గ్రామ సభ గర్జన డిమాండ్ చేసింది. వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భుర్జ పంచాయతీ మజ్జి వలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజె క్ట్ నిర్మాణనికి ఆగస్టు 28 తేదీన గ్రామ సభ ఏర్పాటు చెయ్యా లనీ నోటీస్ ఇచ్చినది. భుర్జ పంచాయ తీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ ము జరిగితే 14 గ్రామంలో 5వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారనీ వారు ఆగ్రహంతో పంచాయతీకి చెందిన వందలాది మంది ఆదివాసులు గ్రామసభలో హాజరై తమ అభిప్రాయలు చెప్పాలని అనుకున్నప్పటికీ జరగవలసిన గ్రామ సభ తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిసింది. అనంత రం ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ భుర్జ పంచాయతీలో 14 గ్రామ పరిధిలోని 5 వేల మంది ఆదివాసులు జలసమా ధి చేస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు వేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి నిర్మిస్తున్న సర్వే రాళ్ళు పగలుగొట్టాలని ఆదివాసుల కు పిలుపిచ్చారు.ఆదివాసీలకు 5 వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ బద్దంగా ఇచ్చిన హక్కులైన పీసా చట్టం, అటవి హక్కుల,1/70 చట్టన్నీ ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి వేల ఎకరాల అటవి, జీరయితి భూములు కేటాయించ డాన్ని తీసుకున్న నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతగిరి జడ్పీటీసీ డి.గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలంలో పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు ప్రాంతంలో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 51నీ వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అదానీ,నవయుగ సంస్థకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి అనుమతులు ఇచ్చి గుట్టు చప్పుడు లేకుండా గ్రామంలో సర్వేలు, ముమ్మరం చేసింది మార్కింగ్ రాళ్ళు నిర్మిస్తున్నది తక్షణమే సర్వేలు, మార్కింగ్ రాళ్ళు నిర్మినాలు ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండ ల కార్యదర్శి టీ.కృష్ణారావు భుర్జ పంచాయతీ ఎంపీటీసీ మజ్జి హరి,చర్పంచ్ కె. మొత్తి,ఉప సర్పచ్ లక్ష్మి, పిసా అధ్యక్ష విజయకుమార్. కార్యదర్శులు ప్రసాదు సురేష్ కువార్,పరుశు రాం, పంగి హరి, సొనపటి వార్డు నెంబర్ గాసన్న వరునకుమార్ బాలరాజు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వి.లక్మన్, గిరిజన సంఘం మండల నాయకులు కె. రామారావు, టోకురు పంచా యతీ చర్పంచ్ కిల్లో మోసియా మజ్జి వలస యువత కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

- ఎస్సై కే నీలకంఠం

విశాలాంధ్ర-కొమరాడ : ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలంటూ గురువారం అర్ధం గుణాలపురం జంక్షన్‌లో ఆయన వాహనాలు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనంలో సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలని ఎవరైనా లైసెన్స్ లేకుండా 18 సంవత్సరాలు లోపు యువతీ యువకులు ఎవరైనా వాహనాలు నడిపితే చట్టపరేయ చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

ఈనెల జీతాలు డౌటే...?

ఇన్చార్జి పాలనతో ఇక్కట్లు

ఎఫ్ఎసి కావాలంటే ముడుపులు చెల్లించాల్సిందే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: "అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని"అన్న చందంగా తయారైంది పార్వతీపురం పురపాలక సంఘ పరిస్థితి.జిల్లా కేంద్రంలో పార్వతిపురం మున్సిపాలిటీ గ్రేడ్ వన్ స్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తుంది.విషయానికొస్తే జిల్లా కేంద్రంలో గల పార్వతీపురం గ్రేడ్ వన్ హెూదా కలిగిన మున్సిపాలిటీకి పూర్తిస్థాయిలో కమిషనర్ లేక అటు సిబ్బంది ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ కార్యాలయంలో గతంలో కమిషనర్ గా విధులు నిర్వహించిన సిహెచ్ వెంకటేశ్వర్లను ఉన్నతాధికారులు సరెండర్ చేయటంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న జె.శ్రీనివాసరాజుకు ఇన్చార్జి కమిషనర్ గా బాధ్యతలు అప్పగించారు. అయితే ఇంచార్జి హెూదాలో అత్యవసర పరిస్థితుల్లో ఆయన ఎటువంటి అభివృద్ధి పనులు చేసేందుకు గాని సిబ్బంది వేతనాలు చెల్లింపులు గాని, కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించేందుకు గాని ఈయనకు అధికారం లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది ఈ మున్సిపాలిటీ పరిస్థితి. ఈ కారణంగా ఈ మున్సిపాలిటీలో పనిచేస్తున్న 60 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 30 వార్డుల పరిధిలో గల 15 సచివాలయాలకు చెందిన 120 మంది సచివాలయ కార్యదర్శులు,పరిపాలన, ప్రణాళిక, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, రెవెన్యూ, తదితర విభాగాలు చెందిన 150 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆగస్టు నెల జీతాలు చెల్లించడం తో పాటు, మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ రకాల బిల్లులు చెల్లించే పరిస్థితి కూడా కనబడడం లేదు. జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండి జిల్లా కలెక్టర్ కనుసన్ననలో ఉన్న మున్సిపాలిటీకే పూర్తిస్థాయి మున్సిపల్ కమిషనర్‌ను నియమించకపోవడం చూస్తే ఈ పురపాలక సంఘంపై ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఎంత మేర అభివృద్ధి చేద్దామన్న ఆశ ఉందో ఇట్టే అర్థమవుతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎఫ్ఎసి కావాలంటే పది లక్షలా? ఇది ఇలా ఉండగా ఈ మున్సిపాలిటీలో ప్రస్తుతం ఇన్చార్జి కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న జె. శ్రీనివాసరాజు ఎఫ్ఎసి బాధ్యతలు తీసుకునేందుకు నిరాకరిస్తున్న సమాచారం పలువురు ఉద్యోగుల నోట వినిపిస్తున్న మాట.దీనితో ఈ మున్సిపల్ కార్యాలయానికి ఫుల్ ఎడిషనల్ చార్జ్ హెూదాలో వచ్చేందుకు బయట ప్రాంతాల నుంచి కొంతమంది ఉత్సాహం చూపిస్తున్నప్పటికీ ఇక్కడకి ఎఫ్ఎసి హెూదాలో రావాలంటే సుమారు పది లక్షల రూపాయలు వరకు ప్రజా ప్రతినిధులకు ముడుపులు చెల్లించాల్సి ఉంటుందన్న విషయం తెలుసుకొని నవంబర్ నెలలో రెగ్యులర్ ప్రాతిపదికన బదిలీలు ఉంటాయని సెప్టెంబరు, అక్టోబరు రెండు నెలలకు లక్షలాది రూపాయలు ముడుపులు చెల్లించవలసిన అవసరం ఏముందని ఎఫ్ఎసి కోసం ఉత్సాహం చూపిస్తున్న వారు వెనకడుగు వేస్తున్నట్లు వినికిడి. ఏది ఏమైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు మున్సివల్ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని మున్సిపల్ ఉద్యోగుల బాగోగులను దృష్టిలో ఉంచుకొని ఈ మున్సిపాలిటీకి పూర్తిస్థాయి కమిషనర్ ని నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

జగన్మోహన్ రెడ్డి, భారతి దంపతుల జీవితం ఆదర్శవంతం

- ఏడాది కాలంలోనే వైఫల్యం దిశగా కూటమి ప్రభుత్వం
- వికలాంగులు, దివ్యాంగుల పెన్షన్ లు తొలగించడం అన్యాయం
- 2029లో వైకాపా అధికారంలోకి రావడం ఖాయం
- జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : వైకాపా అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, భారతి ల వివాహ వార్షికోత్సవం ఆ కుటుంబానికే గాక వైకాపా శ్రేణులకు పర్వదినమని ఆ పార్టీ చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు, పెద బరడ సర్పంచ్ సమిడి గోపాల్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి, భారతి దంపతులు 29వ వివాహ వార్షికోత్సవం జరుపుకోవాలని సంతోష కరమన్నారు. వారిద్దరి జీవితం అందరికీ ఆదర్శవంతం అన్నారు. ఇటువంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఆదర్శవంతమైన జీవనం కొనసాగించాలని ఈ సందర్భంగా ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అదే క్రమంలో కూటమి ప్రభుత్వ నిరంకుశ పరిపాలనతో ఏడాది కాలంలోనే ప్రజలు వినుగెత్తిపోయారన్నారు. పెన్షన్ల పెంపు, సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి సర్కారు కుతంత్రాలను ప్రజలు ఏడాది కాలంలోనే అర్థం చేసుకున్నారన్నారు. ఒకవైపు పెన్షన్లు పెంచినట్లు ప్రచారం చేసుకున్న కూటమి ప్రభుత్వం మరోపక్క భారీగా పెన్షన్ల ను తొలగించి లబ్ధిదారులను నిలువునా మోసగించారన్నారు. ఎన్నో ఏళ్లుగా పెన్షన్ పొందుతున్న వికలాంగులు, దివ్యాంగులను టార్గెట్ చేసి సుమారు లక్ష మది లబ్ధిదారులకు పెన్షన్ లేకుండా చేసిన ఏకైక ప్రభుత్వం ఓటమి ప్రభుత్వమని విమర్శించారు. అధికారమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అంటూ అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి నేడు వికలాంగులు దివ్యాంగులకు పెన్షన్లు తొలగించడం కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఇటువంటివన్నీ ప్రజలు గమనిస్తున్నారని, 2029లో మరల వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు.

గిరిజన గిరిజనేతరుల పంచాయతీలు విడదీయాలి

సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర-కొయ్యూరు : రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు గిరిజనేతరులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీలను విడదీయాలని అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు అధికంగా ఉన్న గ్రామాలను విడదీసి సమీపంలో ఉన్న నాతవరం గొలుగొండ మండలాల్లో కలిపి అలాగే గిరిజన ప్రాంతంలో మండలాల్లో కొత్త గిరిజన పంచాయతీలు ఏర్పాటు చేసి విలీనం చేయాలని సూచించారు. కొయ్యూరు మండలంలో అధిక శాతం గిరిజనేతరులు ఉన్న ఆడాకుల, ఆర్ కొత్తూరు పంచాయతీలో గిరిజనేతనులను సమీపంలో ఉన్న నాతవరం మండలంలోని, బాలవరం, కంటారం, పంచాయతీలో గిరిజనేతరులను గొలుగొండ మండలంలో కలపాలన్నారు. ఆర్ కొత్తూరు ప్రాంతంలో ఉన్న మాదుగుల గిరిజన గ్రామాన్ని గిరిజన పంచాయతీగా నామకరణం చేసి ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఆడాకుల పంచాయతీలో ఉన్న కిస్తారం గ్రామాన్ని గిరిజన పంచాయితీగా ఏర్పాటుచేసి అందులో కించలి, రాంనగర్, ధీకొత్తూరు, బి కొత్తూరు, కన్నంపేట పాత బాలారం గ్రామాలను చేర్చాలన్నారు. ఇలా చేసినట్లయితే గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజన ఇతరులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని అదే విధంగా గిరిజనులు కూడా ప్రభుత్వం నుండి అందే అన్ని సౌకర్యాలు గిరిజన ప్రాంతంలో వారికి అందే అవకాశం కల్పించినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దాలుగా గిరిజనతరులు గిరిజన ప్రాంతంలో ఉండడంతో కనీసం నివసించేందుకు ఇంటి స్థలం కూడా ప్రభుత్వం కేటాయించే అవకాశం లేకపోవడంతో వారు ప్రభుత్వం కల్పించే రాయితీలకు వారు నష్టపోవలసి వస్తుందని తెలిపారు. పై విధంగా గిరిజన పంచాయతీలు గిరిజనేతర పంచాయతీలను ఏర్పాటు చేసినట్లయితే ఇరువురికి ఎటువంటి అభ్యంతరం ఉండవని అలాగే ప్రభుత్వ అందించే వివిధ సంక్షేమ పథకాలు, రాయితీలు ఇరువురు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనిపై రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అలాగే ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనేతరులు, గిరిజనుల అభిప్రాయాలను పూర్తిస్థాయిలో పరిగణంలో తీసుకోవాలని సూచించారు. అయితే కూ టమి ప్రభుత్వం పంచాయతీలు మండలాలు విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

విద్యుత్ అమరుల స్ఫూర్తితో మోదీ, అదానీల తీరుపై పోరాడుదాం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ ఆప్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. బోనంగి చిన్నయ్య పడాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా గురువారం ఆనాడు విద్యుత్ సమస్యలపై పోరాటం చేసి తుపాకి కాల్పుల్లో మరణించిన విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అనే ముగ్గురిని ఆనాటి ప్రభుత్వం కాల్చి చంపింది. వారు అమరులై 25 ఏళ్ళ నిండిన సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను ప్రభుత్వం కాల్చి చంపిందని గుర్తు చేశారు. వారి 25వ వర్ధంతిని పురస్కరించుకొని ఆ విద్యుత్ పోరాట యోధుల స్ఫూర్తితో ఆదాని స్మార్ట్ మీటర్లకు, ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య వంతులుగా చేసి మళ్లీ పోరాటం చేయనున్నట్లు చెప్పారు. విద్యుత్తు అధికారుల ప్రమేయంతో దుకాణాల యజమానులకు, విద్యుత్ గృహ వినియోగదారులకు తమ దగ్గర ఉన్న విద్యుత్ మీటర్లు తీసి ఆదాని స్మార్ట్ మీటర్లు బలవంతంగా, దౌర్జన్యంగా బిగిస్తున్నారని ఆరోపించారు. ప్రజల యొక్క వ్యతిరేకత ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విద్యుత్ గృహ, దుకాణ యజమానులను వ్యతిరేకించాలని కోరారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి. పాంగి ధనుంజయ్ విద్యుత్తు అమర వీరుల పోరాటాల స్ఫూర్తితో రక్తంతో తడిసిన నేల ఎప్పుడు మీ పోరాటాలకి రుణపడి ఉంటుందని మీ వారసత్వాన్ని కొనసాగిస్తామని అమరులకు జోహార్లు అర్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, మహిళలు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై పర్యవేక్షణ

ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-గరుగుపల్లి : సరైన జీవనశైలి, ఆహార నియమావళితో దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంచవచ్చని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు పేర్కొన్నారు. చినగుడబ గ్రామంలో గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్య పర్యవేక్షణను పరిశీలించారు.అసంక్రమిత వ్యాదుల(ఎన్సిడి3.0) సర్వే లో గుర్తించిన బిపి,షుగరు మొదలగు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల వివరాలపై తెలుసుకున్నారు.ఆన్లైన్ నమోదు పరిశీలించారు.మాత్రలు వేసుకున్నాక ఏమేరకు బిపి, షుగరు అదుపులో ఉంటున్నాయో వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించారు. నిర్దేశించిన మోతాదు ప్రకారం క్రమం తప్పకుండా మాత్రలు వేయాలని అక్కడ వారికి సూచించారు.తదనుగుణంగా ఆహార నియమావళి ఉండాలన్నారు.దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులపై అడిగి తెలుసుకున్నారు.త్రాగు నీరు పరిశుభ్రంగా ఉండాలని, వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీరు తీసుకోవడం మేలని తెలియజేశారు.నీటి స్వచ్ఛతా పరీక్షల నివేదికలపై వైటు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య పరంగా ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించుకోవాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మౌనిక, పున్నమి, ఆశ కార్యకర్తల పాల్గొన్నారు.

అంగన్వాడి ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

అధ్యక్ష, కార్యదర్శులుగా రాములమ్మ, ఇందుమతి

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక అంగన్వాడి ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఈ మేరకు గురువారం జరిగిన ఎన్నికలలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలిగా కంకిపాటి రాములమ్మ, ప్రధాన కార్యదర్శిగా గెమ్మెల ఇందుమతి లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో కోశాధికారిగా సత్యవతితో పాటు ఉపాధ్యక్షులుగా ఐదుగురు సభ్యులు ఉండనున్నారు. ఐదుగురు సహాయ కార్యదర్శులతో పాటు 23 మంది కమిటీ సభ్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. అంగన్వాడి యూనియన్ సంఘ గౌరవ అధ్యక్షురాలిగా పెంటమ్మ సలహాదారులుగా. బోనంగి చిన్నయ్య పడాల్ ఉండనున్నారని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుపై అడ్డంగా మూగజీవులు... వాహనాలకు అంతరయం

నిర్లక్ష్యంగా వదిలేసిన మూగజీవులకు గోసాలలకు తరలించాలని కోరుతున్న స్థానికులు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలోని అరకు సంత బయలులో అరకు పాడేరు ప్రధాన రహదారికు అడ్డంగా మూగజీవులు ఉండటం వల్ల రాకపోకలు సాగించే వాహనాలకు తీవ్ర అంతరయం కలుగుతుందని పలువురు అంటున్నారు. ప్రధాన రహదారికు అడ్డంగా మూగజీవులు ఉండటం వల్ల వాహనదారులు వాహనాలు నడిపేందుకు పలు ఇబ్బందులకు గురవుతున్నారని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పలువురు అంటున్నారు. నోరులోని మూగ జీవులకు రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలేసిన యజమాన్యంపై చర్యలు తీసుకొని రోడ్లపై ఉన్న మూగజీవులను గోసాలలకు తరలించాలని వలువురు కోరుతున్నారు. నిత్యం రోడ్లపై మూగజీవులు ఉండటం వల్ల రాత్రుల్లో ప్రయాణించేటప్పుడు ప్రమాద సంఘటనలు జరిగి మృతి చెందే అవకాశం కూడా ఉంటుందని పలువురు అంటున్నారు. అనేక సందర్భాల్లో రోడ్లపై మూగజీవులు ఉండటం వల్ల అనేకమంది వాహనాలతో యాక్సిడెంట్ అయి మృతి చెందిన సందర్భాలు కూడా ఉన్నాయని పలువురు అంటున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న మూగజీవులను తక్షణమే గోసాలలకు తరలించాలని పలువురు కోరుతున్నారు.

రంపుల ఘాట్ రోడ్లో నేలకొరిగిన చెట్లు

ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు చెట్లను తొలగించిన అధికారులు

విశాలాంధ్ర-కొయ్యూరు : దేవీపట్నం నుండి విజయనగరం వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి లో కురుస్తున్న భారీ వర్షాలకు చెట్లు రోడ్డుకు అడ్డంగా పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కృష్ణదేవిపేట నుండి చింతపల్లి వెళ్లే రహదారి లోపల ఘాట్రోడ్లో తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెట్లు రోడ్డుకు అడ్డంగా పడడంతో ప్రయాణకు ఇబ్బందులకు గురయ్యారు. ఈ చెట్లు పడడంతో వాహనదారులు గంటపాటు నిలిచిపోయారు విషయం తెలుసుకున్న అధికారులు పడిన చెట్లను బ్లేడు టాక్టర్‌తో తొలగించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించారు. అయితే ఇటీవల కాలంలో వర్షాలు కురిసినప్పుడల్లా రంపులు ఘాట్రోడ్లో చెట్లు బండరాయిలు రోడ్డుకు అడ్డంగా పడడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. జాతీయ రహదారి నిర్మించేటప్పుడు కొండలను దులిచే సమయంలో సమీపంలో ఉన్న చెట్లును తొలగించకపోవడంతోనే వర్షాలు కురిసినప్పుడల్లా ఆ చెట్లు రోడ్డుకు అడ్డంగా పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఘాట్రోడ్లో కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించి ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ఈ ప్రాంతంలో వాహనదారులు కోరుతున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

వ్యవసాయ అధికారిని భాను ప్రియాంక

విశాలాంధ్ర-కొయ్యూరు : వ్యవసాయ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని భాను ప్రియాంక తెలిపారు. గురువారం మండలంలో రాజేంద్రపాలెం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని భాను ప్రియాంక మాట్లాడుతూ రైతుల సాగులో ఉన్న పంటలకు రసాయన ఎరువులు పురుగులు మందులు వాడకం తగ్గించి సేంద్రియ సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. దీంతో రైతులకు పెట్టుబడి భారం తగ్గి ఆరోగ్యవంతమైన దిగుబడి సాధించవచ్చు అన్నారు. అంతేకాకుండా పర్యావరణాన్ని కూడా ఎంతో మేలు చేస్తుందని ఆమె వ్యవసాయ రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పీతా సింహాచలం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అప్పలనాయుడు వరలక్ష్మి ఆత్మ బిటీఎం మహేశ్వరి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

గొర్రెల మెట్ట, రాళ్లగెడ్డ గ్రామాల వద్ద వంతెనలు నిర్మించండి మహాప్రభో

కుడుము సారి వార్డు సభ్యుడు సింహాచలం

విశాలాంధ్ర-చింతపల్లి : తరాలు, ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు వచ్చిపోతున్నా, స్థానిక ప్రజలు అర్జీలపై అర్జీలు ఇస్తున్నా, స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు పూర్తి చేసుకొని 79వ ఏట అడు గిడినప్పటికీ మన్య ప్రాంతంలో అనేక ప్రాంతాలలో నేటికీ అవసరమైన చోట వంతెనల నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాల సమయంలో వాగులు పొంగి పొర్లుతూ రాకపోకలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో చింతపల్లి మండలంలోని కుడుముసారి పంచాయతీ గొర్రెల మెట్ట వంతెన నిర్మాణం కాకపోవడంతో ప్రతి ఏటా వర్షాల సమయంలో ఈ వాగు ప్రమాద భరితంగా ప్రవహిస్తుంది. దీంతో ఆ ప్రాంతంలోని గ్రామాల గిరిజనులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడు తుందని, ఈ విషయమై ప్రజాప్రతినిధులకే గాక, అల్లూరి జిల్లా కలెక్టర్ కు కూడా ఎన్నోసార్లు అర్జీలు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ ఈ వంతెన నిర్మాణానికి ఏ ఒక్కరూ చొరవ చూపకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం కోరుతున్నారు. అదే క్రమంలో జి మాడుగుల మండలం కుంబిడి సింగి పంచాయతీ రాళ్ళగెడ్డ గ్రామం వద్ద ఉన్న వంతెన సైతం ప్రమాద భరితంగా ప్రవహిస్తుండడం వలన మంగళవారం జి మాడుగుల వారపు సంతకు వెళ్లిన గిరిజనులు తిరిగి గ్రామాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అక్కడి ఎంపీటీసీ సభ్యుడు పి అప్పన్న దొర అన్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఎమ్మెల్యే, అరకు ఎంపీ, రాష్ట్ర మంత్రులు స్పందించి మన్య ప్రాంతంలోని కుడుము సారి పంచాయతీ గొర్రెల మెట్ట, జి మాడుగుల మండలం కుంబిడి సింగి పంచాయతీ రాళ్లగడ్డ వంతెనల నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

గిరి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ముఖ్యమంత్రి కృషి

టూరిజం ద్వారా గిరిజన యువతీయువకులకు ఉపాధి కోసం ప్రాజెక్టు
నియోజకవర్గం ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-పాడేరు : గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తపన పడుకున్నారని, ఆదిశగా ప్రయత్నం ముమ్మరం చేస్తున్నారని, గిరిజన ప్రాంతాల్లో అణువుగా ఆంధ్రప్రదేశ్ టూరిజం ద్వారా మాత్రమే సాధ్య సాధ్యలు జరుగుతుందని దాని ద్వారా మాత్రమే గిరిజన యువతి యువకులకు ఉపాధి కోసం ప్రాజెక్టు త్వరగా చేయాలని అధికార్లకు మౌలిక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పాడేరు నియోజక వర్గం ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విలేఖర్లకు తెలిపారు.గురువారం ఉదయం తన నివాసంలో విలేఖర్లతో మాట్లాడుతూ పాడేరు, అరుకు గిరిజన ప్రాంత గిరిజనులంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అమితమైన ప్రేమ అని అందుకే ఈ ప్రాంతానికి పర్యటనకు వచ్చిన సందర్భాల్లో ఎక్కడ అంత సమయం కేటాయించానంత సమయం కేటాయించారని గుర్తు చేశారు. ఈ నెల 9 నా కూడా వంజంగి వచ్చినప్పుడు అంత సమయాన్ని గిరిజనులకోసం కేటాయిస్తూ గడిపారని , ఆ సమయంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను నాన్ను అడిగి తెలుసుకొన్నారని, ముక్యంగా యువత ఉద్యోగ ఉపాధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందని , దాంతో టూరిజం అభివృద్ధి చేస్తే ఉపాధి పొందుతారా అని అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారని అన్నారు. 2019 లో నా హయంలో పాడేరులో చంద్రబాబు నాయుడు రావడం జరిగిందని, మరల 2025 లో కూడా నా హయంలో పాడేరులో చంద్రబాబు నాయుడు రావడం జరిగిందని చాలా సంతోషం గా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కాగా రెండు పర్యాయాలు కూడా వచ్చిన సందర్భాల్లో కూడా గిరిజనుల కోసం సమయం కేటాయి%శీ% చండమనేది గొప్ప విషయం అన్నారు. అలాగే జీఓ నెంబరు 3 సుప్రీంకోర్టు వ్యవహారంలో ఉన్నందువల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరు పర్యటనలో స్పష్టమైన హామీ ఇవ్వలేక దానికి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేస్తామని గిరిజన నిరుద్యోగ యువతి యువకులు నిరాశచెందాల్సి నా అవసరం లేదని హామీ ఇచ్చారని అన్నారు. బాబు చెప్పిన మాట నిలబెట్టు కొంటారని, వైసిపి పార్టీకి రాజకీయ లబ్ధి కోసం బురద చల్లటం అనేది కొత్తేమీ కాదని అటువంటి వారి మాటలు నమ్మోదని యువతి యువకులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజ సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకురావాలని అసమస్య అధికారులు, కూటమి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేమార్గం చేస్తానని అన్నారు.

చెముడు గ్రామంలో వరద గణపతి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర-మక్కువ : చెముడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గణేశుని ఆలయం లో ఘనంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించడం జరిగింది.చెముడు గ్రామ ప్రజలు ,పెద్దలు, యువకులు,భక్తుల యావన్మందీ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీసులు పొందారు స్వామి వారికి పట్టు వస్త్రాలు ను భక్తులు సమర్పించారు.

చెముడు గ్రామంలో శ్రీ వరద గణపతి ఆలయంలో పూజలు (తొమ్మిది) నవ రాత్రులు ఘనంగా నిర్వహిస్తూ అనేక అభిషేకాలు చేయడం జరుగుతుంది కావున సమీప గ్రామాల్లో ప్రజలు,భక్తులు స్వామి వారిని దర్శించి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు మరియు పురోహితులు వారు తెలియజేశారు.

ఏ.దారకొండ, గాలికొండ పంచాయతీలను గూడెంకొత్తవీధి మండల కేంద్రంలోని కొనసాగించాలి

విశాలాంధ్ర-జికే విధి : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు మండలాలు విభజన భాగంగా కొన్ని ప్రాంత పంచాయతీల ప్రజలు మండల కేంద్రంగా కావాలని, ఆందోళన భాగంగా దారకొండ మండల కేంద్రం కావాలని, ఆయా పంచాయతీ ప్రజలు ఆందోళన చేయడం జరుగుతుంది .దారకొండ మండల కేంద్రంగా ఏ దారకొండ,గాలి కొండ పంచాయతీలు దారకొండలో కలపటం మా రెండు పంచాయతీలు ప్రజలు ఆమోదయోగం లేదుని, గాలికొండ,ఏ ధారకొండ,ఈ రెండు పంచాయతీలు గూడెం కొత్త వీధి మండల కేంద్రంలోని కొనసాగించాలని తాసిల్దార్ హెచ్ అన్నజీ రావు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సర్పంచ్ కాకూరి బుజ్జిబాబు, ఎం చంటిబాబు అన్నారు. దీనికి కారణ%శీ% జీకే మండలానికి మా రెండు పంచాయతీలు అందుబాటులో ఉంటుందన్నారు. దారకొండ మండల కేంద్రంగా చేయడానికి మా పంచాయతీ ప్రజలు వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలు విడిపోవడంతో ఆధార్ కార్డులు రేషన్ కార్డులు జిల్లాలో మార్చుకోవడానికి అనేకమైన ఇబ్బందులు సమస్యలు పడుతున్నాము పేర్కొన్నారు. దానీదృష్టిలో ఉంచుకొని ఆలోచించుకోవాలని మా రెండు పంచాయతీలు గూడెం కొత్తవీధి మండలంలోని కొనసాగించాలని మా ప్రధాన డిమాండ్ చేశారు.దారకొండ మండలకేంద్రం కావాలన్నా చుట్టూ పక్కల పంచాయతీలు ప్రజలు మండలం కేంద్రం కావాలని చేసిన పోరాటం నికి మేము వ్యతిరేకం కాదు .కాబట్టి దారకొండ మండల సాధన కమిటీ కి మా యొక్క సమస్యలు అర్థం చేసుకొని ఏ .దారకొండ గాలి కొండ పంచాయతీలు దారకొండ మండల కేంద్రంగా చేసిన పోరాటం లో ఏ .దారకొండ గాలి కొండ పంచాయతీ ప్రజలు దూరం అలాగే ఈరోజు ఏ దారకొండ ప్రజలైన మేమందరం కూడా అన్ని గ్రామాలు ప్రజలు కలిసి మాకు గూడెం కొత్తవీధి మండలం నుంచి మాయొక్క పంచాయితీలకు సుమారు 12,14 కిలోమీటర్లు దూరం వుంది.మా పంచాయితీ ప్రజలుఅందరూ నిర్ణయించడం జరిగిందన్నారు. మా ఏ దారకొండ పంచయితీ గూడెంకొత్త వీధి మండలం లో కొనసాగించాలని గాలికొండ సర్పంచ్ కాకురి బుజ్జిబాబు, ఏ.దారకొండపంచయితీ సర్పంచ్ ముర్ల .సత్యవతి వైస్ సర్పంచ్ ముర్ల.చంటిబాబు పీసా కమిటీ ఉపాధ్యక్షులు చి లకల కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 12 గ్రాముల ప్రజలు చిలక లక్ష్మయ్య, చంటిబాబు, శ్రీనుబాబు,పండయ్య, చిన్నబ్బాయి,ఆనందరావు, చిట్టిబాబు పండన్న, కృష్ణారావు, రాము, కొండబాబు, కోటేశ్వరరావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జనసేన సైనికుడిగా హర్షం వ్యక్తం చేస్తున్నాను

విశాలాంధ్ర-మారేడుమిల్లి : ఈ నెల 30న విశాఖ వేదికగా జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశ సభా ఏర్పాట్లకు రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కమిటీ జాబితాలో జనసేన పార్టీ మారేడుమిల్లి మండల అధ్యక్షులు అయినా మళ్ళా.దుర్గా ప్రసాద్ అను నా పేరును చేర్చి నన్ను గుర్తించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ మరియు అరకు పార్లమెంట్ ఇన్చార్జి సాంస్కృతిక కార్యక్రమాల రాష్ట్ర చైర్మన్ వంపురి గంగులయ్య వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానని పత్రిక ముఖంగా అనందం వ్యక్తం చేసారు. తనకు ఇచ్చిన బాధ్యత సక్రమంగా పూర్తి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేసారు.

పాడేరు అసెంబ్లీ వైసీపీలో మూడు స్తంభాలాట

- తాజా మాజీ ఎమ్మెల్యేల మధ్య సెగలు రేపుతున్న వైసిపి అంతర్గత పోరు
- అయోమయంలో క్యాడర్
- సొంత పార్టీ నేతలే సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వైనం
- నేతల వర్గపోరుతో తలోదారి చూసుకోవని చూస్తున్న సీనియర్లు

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు నియోజకవర్గంలో వైసిపి నేతల మధ్య వర్గ పోరు మొదలైంది ఎవరి దారి వారిదే అనట్లు వ్యవహరిస్తూ తమదైన శైలిలో ఎవరి ప్రచారం వారుచేస్తూ నియోజక వర్గంలో కార్యకర్తలకు తికమక పెడుతున్నారు. మీడియా సమావేశాలు కూడా అదే స్థాయిలో నిర్వహిస్తూ పొంతన లేని ఆరోపణలు చేస్తుముందుకు సాగుతున్నారు.కాగా స్థానిక ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఒక వర్గం కాగా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు మరోవర్గంగా ఉంటూ పోరు బాటకు తెర లేపారు అనడంలో సందేహమేలేదు.అదే మొదలైంది అనడంలో కూడా సందేహమే లేదు ఎందుకంటే ఇదివరకు ఎవరికి వారు ఒకే అంశం పై ప్రెస్ మీట్స్ పెట్టడంతో వీళ్ళ మధ్య మాటల యుద్ధం మొదలు కానుందని తేటతెల్లం అయింది అన్న మాట...ఈ ముగ్గురు నేతలు ఎక్కడ తగ్గకపోవడంతో రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో అని పార్టీ పెద్దలు తలలు పట్టుకుంటున్న పరిస్థితి నెలకొంది.రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఓటమి చెంది ఇప్పుడిప్పుడే వైసిపి కోల్కుంటుంది. అధికారంలో కోల్పోయినాకా డీలపడిన పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలోనే జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం వైసీపీలో లుకలుకలు మరోసారి బగ్గుమన్నాయి. స్థానిక ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పసుపులేటి బాలరాజు మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గు మానేలా తయారైంది.ఈ నేతల మధ్య నెలకొన్న వర్గ పోరు మధ్య కార్యకర్తలు అభిమానులు నాయకులు నలిగిపోతున్నారు.ఆ ముగ్గురు నేతల వివాదం తారస్థాయికి చేరడంతో ఏం జరుగుతుందో తెలియక క్యాడర్ మొత్తం అయోమయం స్థితికి జారుకుంటున్న పరిస్థితి నెలకొంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరులో వైసిపి హ్యాక్ విజయాలు నమోదు చేస్తోంది నియోజకవర్గంలో 2014 నుంచి వరుసగా వైసిపి గెలుస్తోంది.2014లో పాడేరులో తొలిసారి వైసీపీ జెండా ఎగిరింది. 2014 ఎన్నికల్లో గిడ్డి ఈశ్వరి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ఆమె విజయం సాధించారు. తాజాగా 2024 లో జరిగిన ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం నుండి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కి టికెట్ ఇవ్వకుండా 2019 ఎన్నికల్లో టికెట్ ఆశించి

నిరాశ చెందిన మత్స్యరాస విశ్వేశ్వర రాజు కు 2024 ఎన్నికల్లో జగన్ టికెట్ ఇవ్వడంతో గెలుపొందారు కానీ కొత్తగా గెలుపొందిన ఎమ్మెల్యేకు అసెంబ్లీలో ఒక్కసారి కూడా అధ్యక్ష అనే భాగ్యం లేకుండా పోయింది. రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వైసిపి అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు.ఇదే సమయంలో సొంత పార్టీలో మాజీ ఎమ్మెల్యే లు భాగ్యలక్ష్మి, బాలరాజులు నేరుగా ఎమ్మెల్యేకు టార్గెట్ చేయడంతో కొత్త ఎమ్మెల్యేకు తెగ ఇబ్బందిగా మారిందని అంతా చెప్పుకుంటున్నారు. ముగ్గురు ఒకే పార్టీ లీడర్లు అయినప్పటికీ ఉప్పు నిప్పుల రాజకీయం చేస్తున్నారాని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పాడేరులో మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఎమ్మెల్యే అయినాక అభివృద్ధి పనులు పడకేశాయంటూ రాజకీయ వర్గాల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయం మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, బాలరాజుల వర్గం మాధ్యమాల్లో తెగ ప్రచారం చేస్తున్నారు. ఇలా భాగ్యలక్ష్మి, బాలరాజు వర్గం నేరుగా టార్గెట్ చేయడంతో ఎమ్మెల్యే వర్గం ఉక్కిరి బిక్కిరి అవుతున్న పరిస్థితి నెలకొంది. 2014లో వైసిపి నుండి గెలుపొంది ఇప్పుడు టిడిపిలో కొనసాగుతున్న గిడ్డి ఈశ్వరి కూడా ఎమ్మెల్యేను టార్గెట్ చేయడంపై మరింతగా ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఎన్నికల అపార్మెంట్ లో తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన్ని అనాహురుడిగా ప్రకటించాలని కోర్టుకు సైతం గిడ్డి ఈశ్వరి వెళ్లారు దీనికి భాగ్యలక్ష్మి పరోక్షంగా మద్దతు తెలిపినట్లు విశ్వనియత సమాచారం. అందుకే ఇద్దరు నేతల మధ్య కొత్త ఎమ్మెల్యే నలిగిపోతున్నట్లు తెలుస్తుంది. లోకల్ వైసిపిలో రోజురోజుకు వర్గ విభేదాలు పెరిగిపోతుండడంతో నేతాల మధ్య దూరాలు కూడా అంతే స్థాయికి పెరిగిపోతుంది పార్టీకి జనాలు ఆదరణ బాగానే ఉన్నా పరస్పరం పస్సు గా నాయకులే పరిస్థితిని దిగదార్చుకుంటున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల సమస్త గత మార్పుల్లో అల్లూరి జిల్లా అధ్యక్ష బాధ్యతలను వైసిపి హైకమాండ్ ఎమ్మెల్యేకు అప్పగించింది మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కి రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగంలో కీలక పదవితోపాటు ఉమ్మడి విశాఖ జిల్లా సోషల్ మీడియా టాస్క్ పోర్స్ టీం సభ్యురాలుగా వైసిపి హైకామెంట్ ప్రకటించింది.ఆ తర్వాత మారుతున్న పరిస్థితులతో ఎమ్మెల్యే ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు తెలుస్తుంది. అయితే పాడేరులో వైసిపిలో అంతర్గత పోరు పై పార్టీ హైకామెంట్ ఫోకస్ చేసినట్లు తెలుస్తుంది అందుకే ఇద్దరు నేతలను పిలిచి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు విశ్వానియాత సమాచారం.పార్టీ నేతలు వార్నింగ్ ఇచ్చిన ఇద్దరు నేతలు ఎక్కడ తగ్గడం లేదు దీంతో పాడేరులో ఏం జరుగుతుందో అని కేడర్ తెగ టెన్షన్ పడుతున్నారు. తాజా ఎమ్మెల్యేకు అటు మాజీ ఎమ్మెల్యే ఇద్దరు ఎక్కడ తగ్గకపోవడంతో సీనియర్ నాయకులందరూ తలోదారి చూసుకునే పరిస్థితుల్లో ఉన్నారని విశ్వనీయత సమాచారం. అయితే ఎన్నికల ముందు కొందరు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోగా ఇప్పుడు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కూడా పక్క చూపులు చూస్తున్నారని సమాచారం.నియోజకవర్గంలో కనీస గౌరవం దక్కడం లేదని నాయకత్వంలో కలుపుకొని పోయే పరిస్థితి కోరవాడిందని బాలరాజు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తుంది.పాడేరులో పరిస్థితి ఇలాగే ఉంటే పార్టీ ఉనికి కోల్పోయే పరిస్థితి లేకపోలేదని వైసిపి నాయకులు కార్యకర్తలు అంటున్నారు.వైసిపి అధిష్టానం పాడేరు వైసీపీ తాజా మాజీ నేతల వర్గ పోరు ఎంత మేరకు సరి చేస్తుందో వేచి చూద్దాం

అభివృద్ధిని చూసి ఓర్వలేకే మంత్రి సంధ్యారాణిపై ఆరోపణలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర-పాచిపెంట : నియోజకవర్గంలో 18 ఏళ్లలో లేని అభివృద్ధి ఏడాది పాలనలో చేసి చూపించిన గిరిజన సంక్షేమ శాఖ మరియు శ్రీ శశి సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిపై లేనిపోని ఆరోపణలు చేసి అభాష్పాలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ తో పాటు తెలుగుదేశం నాయకులు గిరిజన సంఘాల నాయకులు మండిపడ్డారు .మండల కేంద్రమైన పాచిపెంటలో గురువారం నిర్వహించిన పత్రిక సమావేశంలో మండల తెలుగుదేశం నాయకులు పాల్గొని మాట్లాడారు. సాక్షి టీవీ ఎన్ టీవీలో వచ్చిన కథనాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్ సి చీఫ్ ఎస్ శ్రీనివాసరావు ఏసీబీ ట్రాప్ లో పట్టుబడితే గిరిజన సంక్షేమ శాఖకు చెందిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి బాధ్యులవుతారా అని ప్రశ్నించారు మండిపడ్డారు. మంత్రి సంధ్యారాణి ని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సభ బా అని ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఒక వ్యక్తి తప్పు చేస్తే మంత్రిపై నిందలు మోపడం భావ్యమా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో మునిపెన్నడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి పనిచేస్తున్న మంత్రి సంధ్యారాణి అభివృద్ధిని చూడలేక ఇలాంటి నిందలు మోపుతున్నారని అన్నారు. సాక్షి టీవీ ,ఎన్ టీవీ వస లేని విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఎలాంటి సాక్షాలు లేని ఆరోపణలు చేసి మంత్రి నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనిపించలేదా అని అన్నారు. సాక్షి ఎన్టీవీ తప్పులు ఒప్పుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో ఉద్యోగాలు వేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి కానీ తెలుగుదేశం కార్యకర్తలు కాని ,నాయకులు కానీ ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ఔట్సోర్సింగ్, కంప్యూటర్ ఆపరేటర్లు ఈతరాత్ర ఉద్యోగాలు వేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఒక విద్యార్థి తప్పు చేస్తే ప్రధానోపాధ్యాయులను గాని టీచర్ని గాని తప్పు పడతారా అని ప్రశ్నించారు. ఒక ఉద్యోగి తప్పు చేస్తే కలెక్టర్లు ను తప్పు పడతారా అని ప్రశ్నించారు. దివ్యాంగులకు అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1న పెన్షన్లు మంజూరు చేస్తామని అన్నారు. 40 శాతం పైబడిన వారందరికీ కచ్చితంగా పెన్షన్లు మంజూరు చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు. దివ్యాంగులకు పింఛన్లు రద్దు చేస్తామని ప్రతిపక్ష వైసిపి లేనిపోని ఆరోపణలు చేస్తుందని అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1న యధావిధిగా పింఛన్లు మంజూరు చేస్తామని అన్నారు. గిరిజన సంఘాల నాయకులు ఆనంద్ కుమార్, సింహాద్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలకు 1300

కోట్ల రూపాయలతో సిసి రోడ్లు బిటీ రోడ్లు గిరిజన గ్రామాలను అనుసంధానం చేస్తూ లింక్ రోడ్లు సదుపాయం కల్పించిన ఘనత మంత్రి సంధ్యారాణి దేనిని అన్నారు గిరిజనుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి సంధ్యారాణి వెంట గిరిజనులమైన తామంతా ఉంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాం పెద్ద గడ్డ నీటి సంఘం అధ్యక్షులు గుంద్రోతు గంగరాజు మండల తెలుగుదేశం పార్టీ యువజన సంఘం అధ్యక్షులు కొరుపల్లి సురేష్ కుమార్, స్థానిక ఎంపిటిసి పి. ఉమామహేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూసర్ల నర్సింగరావు దోనేర ఆనంద్ కుమార్ స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు మాదిరెడ్డి మధ్య రావు పంటల భాస్కరరావు, ఆకుల సాయి, ఆకుల శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు అలజంగి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

బలిజిపేటలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-బలిజిపేట : సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు బొద్దాన భానుమూర్తి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మలమన్మధరావు మాట్లాడుతూలి విద్యుత్ సంస్కరణ చట్టాల అమలుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ ఆదానీలకు ప్రజల సంపదను అంటగట్టే ప్రయత్నం చేస్తుందని సిపిఎం, ప్రజా సంఘం నాయకులు అన్నారు విద్యుత్ ఉద్యమానికి, అమరుల త్యాగానికి 25 ఏళ్లు నిండిన సందర్భం ఆగస్టు 28 బలిజిపేట లో. అమరుల త్యాగాల స్ఫూర్తికై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆగస్టు 28వ తేదీన బషీరాబాద్లో పెంచిన విద్యుత్తు చార్జీలుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం పోలీసులతో జరిపించిన తుపాకీ కాల్పులో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి వీర మరణం పొందారని తెలిపారు. ఆనాటి నుండి ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ విద్యుత్ సంస్కరణలో మార్పులు పెరుగుతూనే వచ్చాయని, ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారాలు వేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. నేటి టిడిపి ప్రభుత్వం ఉచిత విద్యుత్తు, సబ్సిడీలు పూర్తిగా రద్దు చేసి ఎన్నికల బాండ్ల కొరకు అంబానీ ఆదానీలకు స్మార్ట్ మీటర్ల రూపంలో యూనిట్ కి 60 పైసలు ఉన్న విద్యుత్ ఛార్జిని రూపాయికి పెంచుతూ ప్రజల సంపదను చౌకగా అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గించే ప్రక్రియ ఉన్నప్పటికీ, ఆదాని శిరిడి సాయి కార్పొరేట్ కంపెనీలకు

మీటర్లు అప్పగించి విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయమని మండిపడ్డారు. టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి ఒకగూటి పక్షులేనని అంబానీ ఆదానీలపై ఈగ వాలనవ్వకుండా కంటికి రెప్పలా కాపాడే కాపలాదారులుగా ఉన్నారని నేటి విద్యాశాఖ మంత్రి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వీలు లేదని చెప్పారు, ఇప్పుడు మీటర్లు పెట్టడానికి అంగీకరించడం సిగ్గుచేటు అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల నుండి దోచుకోవడానికి టిడిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, స్మార్ట్ మీటర్లపై జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరిచేందుకు మీటర్లు తిరస్కరించేందుకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు కృష్ణ, మజ్జి, అప్పలస్వామి, లక్ష్మమ్మ, సత్యవతి, సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అధికారులు దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి లో కురుస్తున్న వర్షాలు ఒక ఎత్తయితే ఆ వర్షంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త తో మారేడుమిల్లి నిండిపోతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్కొండ డేవిడ్ రాజు వివరించారు. ఇప్పటికె విషజ్వరాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోగులతో కిటకిట లాడుతుంటే, మారేడుమిల్లి గ్రామంలో అపరిశుభ్రత నిర్లక్ష్యం పై విచారం వ్యక్తం చేసారు. గత వారం రోజులుగా ఎక్కడి చెత్త అక్కడ నిలవవుండటంతో దోమల వ్యాప్తి పెరిగిపోతుందని, స్థానికులు వివిధ రోగాల భారిన పడే అవకాశం ఉందని ధ్వజమెత్తారు. సంభంధిత అధికారులు స్వచ్చా భారత్ కార్యక్రమం లో మారేడుమిల్లి పరిశుభ్రతను ఎందుకు వదిలేస్తున్నారని స్వచ్ఛతపై పూర్తి దృష్టి పెట్టాలని ఆరోపించారు. మారేడుమిల్లిలో ప్రతి ఇంటిలో పబ్లిక్ స్థలాలలో అన్ని చోట్లా దోమలమందు పిచికారీ చేయాలని,మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని సంబంధిత పంచాయతీ అధికారుల గ్రామ అపరిశుభ్రత పై నిర్లక్ష్యం వీడి తగు చర్యలు తీసుకోవాలని లక్కొండ డేవిడ్ రాజు డిమాండ్ చేసారు.

ఆది కర్మయోగి అభియాన్‌తో గిరిజన గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-కొమరాడ : ఆది కర్మయోగి అభియాన్ పథకంతో గిరిజన గ్రామాలు శాతం అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో ఎస్ రమేష్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో గిరిజన పంచాయతీలు చినకర్లల, చోళపదం, పెదశేఖ, కెమిసేల, నయా, ఉలిపిరిపాలెం, దేవుకోన, కుంతీసు ,గ్రామ సచివాలయాల, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు సచివాల సిబ్బంది కి మండల స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ అనేది గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో ప్రారంభించిన ఒక ఉద్యమం, దీని లక్ష్య గిరిజన ప్రాంతాలలో పాలన, సేవా పంపిణీ, మరియు అభివృద్ధిని మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా 20 లక్షల మంది గిరిజన మార్పు నాయకులకు శిక్షణ ఇచ్చి, వారికి నైపుణ్యాలను అందించడం ద్వారా గిరిజన ప్రాంతాలలో సేవలను మెరుగుపరచడం, సామాజిక సమస్యలను పరిష్కరించడం, మరియు స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం జరుగుతుందని అన్నారు.

పథకం యొక్క ముఖ్య లక్ష్యాలు : సామర్థ్య పెంపుదల గిరిజన ప్రాంతాలలోని 20 లక్షల మంది అట్టడుగు స్థాయి కార్యకర్తలు, గ్రామ-స్థాయి నాయకులకు పాలన, సమస్యల పరిష్కారం, మరియు సామాజిక సమీకరణపై శిక్షణ ఇవ్వడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు ప్రధాన ప్రభుత్వ పథకాలను, ముఖ్యంగా గిరిజన పథకాలను విజయవంతంగా అమలు చేయడం పై సెక్షన్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

సేవా డెలివరీని బలోపేతం చేయడం : గిరిజన ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధిని మరియు సేవలను చివరి మైలు వరకు చేర్చడం జరుగుతుందని తెలిపారు.ఇది కేవలం ఒక పథకం కాదు, గిరిజన సమాజాల్లో ఒక ప్రజా ఉద్యమ ఎలా పని చేస్తుంది?ఈ మిషన్ యొక్క డిజిటల్ వెన్నెముకగా పనిచేసే పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్, శిక్షణ, మరియు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు ఇది సంఘం ఆధారిత విధానాన్ని అవలంబించి, గిరిజన ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇతర ప్రభుత్వ పథకాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండల విస్తరణ అధికారి ఎం రాధాకృష్ణ మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి, మండల ఇంజనీరింగ్ అధికారి ఫణీస్, వైద్యాధికారి శిరీష, తెలుగు ఏపీఎం సురేష్ బాబు హౌసింగ్ ఏఈ డి రాములు ఎన్జీవో సభ్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలంటూ ఎపిపి అభ్యర్థన

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్సి పరిధిలో గత 3 నెలలుగా ప్రజలు తీవ్రమైన జ్వరాలు,కాళ్ళ వాపులు, ఒళ్ళు నెప్పులు, ఇంకా అనేక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న విషయాన్ని,రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 25వ తేదీన జరిగిన జిల్లా అభివృధి సమావేశంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి లాగారాయి పీహెచ్సి పరిధిలో అనారోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,అరకు ఎంపీ తనూజ రాణీ ద్వారా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి తెలియాయజేశారు. విషయం తెలసుకున్న డిఎం&హెచ్ఓ విశ్వేశ్వర నాయుడు గురువారం లాగరాయి పిహెచ్సిని సందర్శించి వైద్యులుకు తగు సూచనలు చేశారు. అవసరమైతే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజవొమ్మంగి, లాగరాయి, జడ్డంగి పిహెచ్సి వైద్యులు, ఎంపిపి వెంకటలక్ష్మి ఉన్నారు.

ఈనెల 30న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు

బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం

విశాలాంధ్ర-బలిజిపేట : ఈనెల 30న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతున్నట్లు బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం తెలిపారు. గురువారం ఆయన తుమరాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. తన సందర్శనలో ఒకటో తరగతి అదే విధంగా నాలుగు, ఐదు తరగతుల విద్యార్థుల ఆంగ్ల తెలుగు భాషా పఠన నైపుణ్యాలను పరిశీలించారు. ఆంగ్లం చదివే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఎఫ్ఏ 1 మార్కులను ఆన్లైన్ చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయులందరూ నూతన బోధనా విధానాలను అమలుచేయాలన్నారు. పాఠశాల ఆవరణలో బడి తోటను తప్పనిసరిగా పెంచేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

ఆది కర్మయోగి కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శారద కుమారి

విశాలాంధ్ర-చింతపల్లి: మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా మాస్టర్ ట్రైనర్ శారదకుమారి అన్నారు. స్థానిక ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహం వద్ద నిర్వహించిన ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. రెండు రోజులు శిక్షణా కార్యక్రమానికి సంబంధించి మొదటి రోజు మండల కార్యదర్శులు, విఆర్వోలు, మహిళా సంరక్షణ అధికారినిలు, ఇంజనీరింగ్, సచివాలయ సంక్షేమ అధికారినిలు హాజరైన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విలేజ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా పలు సమస్యలు పరిష్కరించేందుకు మండలంలో వివిధ గ్రామాలను ఎంపిక చేసామన్నారు. ఈ గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టడం త్రాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మొదటి విడతగా ఎంపిక చేసిన 31 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయ నాగలక్ష్మి, ఎంఈఓ పనసల ప్రసాద్, సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారిని గడుతూరి స్వర్ణలత, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎన్ టి రామారావు వివిధ శాఖల ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛతపై దృష్టి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం : ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని ఎన్.సి.డి పిఓ, స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. సీతానగరం మండలం పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. స్వచ్ఛఆంధ్రలో భాగంగా ఆసుపత్రిలో స్వచ్ఛతా ప్రమాణాలు పాటిస్తున్న తీరుపై పరిశీలించారు. ముందుగా అక్కడకు వైద్య పరీక్షల కొరకు వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య స్థితి పరిశీలించారు. జ్వర లక్షణాలతో వచ్చిన ఒక పాపకు ల్యాబ్ టెక్నీషియన్ చే నిర్ధారణ పరీక్షలు చేయించారు. ఓపి రికార్డు తనిఖీ చేశారు. కుక్క కాటుతో చికిత్స కోసం ఎవరైనా వస్తున్నారా, ఎ.ఆర్.వి మరియు పాముకాటు చికిత్స కొరకు ఎ.ఎస్.వి ఇంజక్షన్ల లభ్యతపై పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ పరిశీలించి, నిర్దేశించిన చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేశారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, కలర్ కోడ్ బిన్స్, స్టోరేజ్ గదులు, బిఎండబ్ల్యూ నిర్వహణ రికార్డు, పిహెచ్సీ గదులు, టాయిలెట్ల శుభ్రతా తీరు, నీటి లభ్యత, పరిశుభ్రతకు సంబంధించిన గోడ పత్రికల ప్రదర్శన, క్లీనింగ్ చెక్ లిస్ట్ రికార్డు నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె, ఆసుపత్రి ప్రాంగణం తదితర అంశాల్లో నిశితంగా పరిశీలించి వివరాలు నమోదు చేశారు. పిహెచ్సీలో సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పెద్దింటి. రమ్యసాయి, సూపర్వైజర్ గోపాలరావు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

నిజమని నిరూపిస్తే దేనికైనా సిద్ధం
తెదేపా నాయకుడు గాలి నరసింహమూర్తి

విశాలాంధ్ర-అనంతగిరి : సామాజిక మధ్యమాలు వేదికగా తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని తక్షణమే వీటిని మానుకోవాలని లేకుంటే సహించేది లేదని తెదేపా నాయకుడు గాలి నరసింహమూర్తి అన్నారు అనంతగిరి లో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అనంతగిరి మండల పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో తన పోటీలో ఉండగా బలపరిచే సభ్యులు అధిక సంఖ్యలో తనవైపు ఉన్నారని ఇది గమనించిన కొందరు తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక తనపై సామాజిక మధ్యమ వేదికగా వాట్సప్ గ్రూపులలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు అరకులోయ ప్రాంతంలో ప్రైవేటు వ్యవహారంలో తన ప్రమేయం ఉందని వాట్సప్ లలో దుష్ప్రచారం చేస్తున్నారని ఇది నిజమని నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసానికైనా సిద్ధమని సవాల్ విసిరారు కాణిపక్షంలో నిందలు వేసిన వ్యక్తులపై పరువు నష్టం దావా కేసు వేస్తానని హెచ్చరించారు ఏమైనా ఉంటే రాజకీయంగా తేల్చుకోవాలని వ్యక్తిగతంగా బురదజల్లే యత్నాలు మానుకోవాలని చెప్పారు బురద జల్లుతున్న వ్యక్తులు గతంలో ప్రస్తుతం ఎమ్మెల్సీ కుంభారావు బాబు అనుచరులుగా చలామణి అయి ఇప్పుడు కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూటమి నాయకుల వెంట పరుగులు పెడుతూ రాజకీయం గడుపుకుంటున్నారని ఈ విషయాలు అంతా ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు తాము మొదటి నుంచి పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ విధంగా సోషల్ మీడియాలో తప్పులు ప్రచారం చేసిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

2025 మెగా డిఎస్సీలో ఆదివాసులకు న్యాయం చేయాలి

- 100 శాతం ఉద్యోగా ఉపాధ్యాయ రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని అమలుచేయాలి

విశాలాంధ్ర-పాడేరు : 2025 మెగా డిఎస్సీలో ఆదివాసులకు న్యాయం చేయాలని,100 శాతం ఉద్యోగా ఉపాధ్యాయ రిజర్వేషన్ ఇచ్చిన తర్వాత నే ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఏ అజయ్ శర్మ అన్నారు. గురువారం పాడేరు మోదకొండమ్మ గుడి ఆడిటోరియంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఏ అజయ్ శర్మ మాట్లాడుతూ ఆదివాసీ లకు తీవ్రమైనా అన్యాయం జరుగుతుందని, గిరిజన సంక్షేమం పేరుతో హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారాని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయకపోతే ఆదివాసి యువత తీవ్రమైన నష్టాన్ని గురి అవుతరున్నారు. ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనస మాట్లాడుతూ ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తానంటూ ఇప్పటివరకు అమలుకు ఉత్తర్వులు జారీ చేయలేదని మెగా డీఎస్సీలో గిరిజన అభ్యర్థులు మెరిట్ సాధించినప్పటికీ తక్కువ పోస్ట్ వలన భవిష్యత్తు ఉన్న అనేకమంది నిరుద్యోగులు టీచర్ పోస్టులు కోల్పోతున్నారన్నారు . 100శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఐటీడీఏలో ప్రజాభిప్రాయం సేకరించిన ప్రభుత్వం తదుపరి చర్యకు పూనుకోకపోవడం దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మాన పడాల్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ సత్యనారాయణ ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కో కన్వీనర్ భాను సిహెచ్ రావు మహిళా కన్వీనర్ భవాని జిల్లా నాయకులు డి రాజు విష్ణుమూర్తి బాలు కృష్ణం పడాల్ రాజు రాజం నాయుడు 11 మండలాల డీఎస్సీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

రంపులు ఘాట్లో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లు

విశాలాంధ్ర-జికే విధి : కృష్ణదేవిపేట నుంచి చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో రంపులు ఘాట్ రోడ్డులో గురువారం రహదారికి అడ్డంగా చెట్లు విరిగి పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు చెట్లు విరిగి పడ్డాయని ప్రయాణికులు, వాహనదారులు తెలిపారు. సుమారు గంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు ప్రొక్లెయినర్ సాయంతో చెట్ల తొలగింపు ప్రక్రియ చేపట్టారు.

వాడవాడలా ఘనంగా వినాయక సంబరాలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని వినాయక చవితి సంబరాలు ఘనంగా బుధవారం జరిగాయి. వినాయక చవితి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రతి ఇంటింటా ప్రజలు భక్తితో పూజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా మండల కేంద్రం దుంబ్రిగుడలో అల్లూరి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ, మారెడా, ఉండరాలు, సెనగలు, వడపప్పు, అరటి పళ్ళు, కొబ్బరికాయ, సీతాఫలం, మామిడి, నేరేడు, పువ్వులు తదితర ప్రత్తితో వినాయకుడికి ప్రజలు భక్తితో సమర్పించి పూజించి దీప దూతలు వెలిగించి పలు కోరికలు తీర్చాలని వినాయకుడిని ప్రజలు కోరుకున్నారు.

వీరఘట్టం : మండల వ్యాప్తంగా బుధవారం వినాయక చవితి ప్రజలంతా ఘనంగా నిర్వహించారు, వీరఘట్టంలో పలు జంక్షన్ వినాయక బొమ్మలు ప్రతిష్ఠించారు, హనుమాన్ జంక్షన్ పెరిగేది దగ్గర 12 అడుగుల విగ్రహం శర్మ యాజి పూజ చేసి వినాయక చవితి విశిష్టతను తెలిపారు.

సాలూరు : పట్టణంలో రామా కాలనీలో మున్సిపల్ పార్క్ దగ్గరలో నిర్మించిన వినాయక మండపాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర బుధవారం ప్రారంభించి వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రారంభానికి విచ్చేసిన రాజన్న దొరకు కాలనీలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజారులు రాజన్నదొరతో పూజలు నిర్వహించారు. శాశ్వతంగా వినాయక మండపాన్ని నిర్మించాలన్న సదుద్దేశంతో కాలనీ యువత, పెద్దలు నిర్ణయం తీసుకుని మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరను కలిసి నిర్మాణానికి సహకరించమని కోరారు. శాశ్వత మండపాన్ని రాజన్నదొర సహాయసహకారాలతో ఇటీవల పూర్తిచేశారు. మండపం నిర్మాణం పూర్తి కావడంతో బుధవారం రాజన్నదొర చేతుల మీదుగా పూజలు జరిపించి మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ

వినాయక మండపానికి కాలనీ వాసుల సహకారంతో శాశ్వత నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కౌన్సిలర్ గిరిరఘు, స్థానిక కౌన్సిలర్ తర్లాడ.లక్ష్మోజీ, మరియు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

చింతపల్లి : మట్టి వినాయక ప్రతిమల వల్లే పర్యావరణం

పరిరక్షించ బడుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు మట్టి విగ్రహాల తయారీలో పోటీపడి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ సిస్టం మట్టి గణపతి విగ్రహాల తయారీ విధానంపై విద్యార్థులకు వివరించారు ఈ వినాయక విగ్రహాల తయారీలో రసాయనాలు, రంగులు వినియోగించకుండా కేవలం బంకమట్టిని మాత్రమే ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని అవగాహన కల్పించారు. అదే క్రమంలో వినాయక విగ్రహాల తయారీలో ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విగ్రహ తయారీ దారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించారు. ప్రథమ బహుమతికి 500 రూపాయలు, ద్వితీయ బహుమతికి 300 రూపాయలు, తృతీయ బహుమతికి 200 రూపాయలను ప్రోత్సహకంగా ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రథమ విజేతలుగా సురేష్ మరియు విజయ్ లు, ద్వితీయ విజేతగా పిడి శివకుమార్ టీం, తృతీయ విజేతగా మహేష్ టీం లు ప్రోత్సాహకాలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపక ఇతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

బెలగాం : పార్వతీపురం చర్చి వీధిలో ఉన్న మున్సిపల్ పార్క్

ఆవరణలో వివేక్ కోలని ఆక్టివ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల వినాయకుని మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం పూజా కార్యక్రమాలను అసోసియేషన్ కార్యదర్శి ఆర్మీ రమేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు. కోలనీ వాస్తవ్యులు గణేశుని ప్రతిమను సమకూర్చారు. తొలి పూజా కార్యక్రమాలను కుటుంబ సమేతంగా నిర్వహించి తమ వంతు సహకారం అందించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని కావున భక్తులందరూ విచ్చేసి స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించి వినాయకుని ఆశీర్వాదం పొందాలని కోరారు. ఈ వినాయకుని ఉత్సవాలు నిర్వహించడానికి అసోసియేషన్ సభ్యులు గౌతమ్, ఉమకాంత్, రవికుమార్, కాళిదాసు, సిద్దూ, సుబ్బు, జగన్, కార్తీక్, సాగర్ తదితర సభ్యులు సహకారం అందించి గణేషుని మండపం అందంగా తీర్చిదిద్ది మహోత్సవాలు విజయవంతం చేస్తున్నందుకు కాలనీ వాసులు మరియు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

హుకుంపేట : వినాయక చవితి ఉత్సవాలను స్థానిక మండల కేంద్రంలో కామయ్యపేట జంక్షన్ వద్ద స్థానికులు ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దగరువు,ఉప్ప, సంతారి, పాతకోట, సూకురు,

బాకూరు పంచాయతీ కేంద్రాలతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమ పాఠశాల, కేజీబీ పాఠశాలల్లో పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు పండగ జరుపుకుని సాయంత్రం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

చింతపల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కొలువు తీర్చిన విగ్నేశ్వరున్ని ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పూజించి గురువారం ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో ఆ కళాశాల గ్రంథాలయ అధికారి తాంగుల జగత్ రాయి 3116/- రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం గణనాధుని ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుండి ప్రారంభమైన గణనాథుని ఊరేగింపు స్థానిక పాత బస్టాండ్ కూడలి వరకు, అక్కడనుండి చౌడుపల్లి వరకు ధూప దీప నైవేద్యాలతో, విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక నృత్యాల నడుమ ఘనంగా నిమజ్జన కార్యక్రమం చేశారు. కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయ భారతి సూచనలతో డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారి జగత్ రాయ్ ఆధ్వర్యంలో వినాయక చవితి(ఊరేగింపు) ముగింపు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాపకులు లీలా పావని, జగదీష్, శివకుమార్, ఇతర అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతపల్లి : విఘ్నాలు తొలగించే వినాయకుని పర్వదినాన్ని తొలి పర్వదినంగా నిర్వహించుకోవడం శుభసూచకమని, అనేక పేర్లతో పిలువబడే విఘ్నేశ్వరున్ని పూజించుకోవడం

అదృష్టమని జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయన మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే వినాయకుడిని పూజించుకొని తొలి పర్వదినం జరుపుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి ఏటా మాదిరి కాకుండా గ్రహణం కారణంగా ఈ ఏడాది నవరాత్రులు మాత్రమే ఈ గణనాథున్ని పూజించుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నవరాత్రులు ప్రత్యేక నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ గణనాథుని ఆశీస్సులు పొందాలని సూచించారు.

రంపచోడవరం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో భారీ వర్షం పడుతున్నా వర్షాలను సైతం లెక్క చేయకుండా గణపతి నవరాత్రుల సంబరాలు ప్రారంభం అయ్యాయి. స్థానిక సంత మార్కెట్, ఆర్టీసీ కాంప్లెక్స్, సి టైపు క్వార్టర్స్, స్టేట్ బ్యాంకు, యర్రంరెడ్డి నగర్ , రంప రోడ్డులో కొలువైన విగ్రహాలు కు ప్రత్యేక పూజలు జరిగాయి. సంత మార్కెట్ వద్ద ఉన్న శ్రీవరసిద్ధివిగ్నేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు లింగాల సీతారామాంజనేయప్రసన్న కుమార్ శర్మ పూజలు జరిపించారు. ఈ సందర్భంగా హిందూధార్మిక సంస్థల ప్రతినిధులు గుడ్ల అంకశ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి వేంకటరామారెడ్డి, అన్నవరెడ్డిక్రిష్ణ కిశోర్, పింజర్ల నాగవీరభద్రరావు, గుప్తా, పాల్గొని ప్రజలు అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసారు. నల్లమిల్లి వేంకటరామారెడ్డి భక్తులు, ప్రజలనుద్దేశించి వర్షాలు వలన అప్రమత్తంగా ఉండాలన్నారు. మరి ముఖ్యంగా మండప నిర్వాహకులు ఎలక్ట్రిసిటి కనెక్షన్లు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. వృద్ధులను, పిల్లలను దృష్టిలో ఉంచుకుని సౌండ్ సిస్టమ్ లు తక్కువ డిజిబుల్స్‌లో ఉండాలి అని సూచించారు. రంపచోడవరంలో అధికవర్షం కారణంగా గణేష్ మండపాలవద్ద కొంత అసౌకర్యం కలిగినా తమ ప్రాంతంలో భక్తులు సామూహికంగా వినాయక చవితి వ్రతములు ఆచరించి వినాయక స్వామిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.

మారుమూల గిరి గర్భిణీలకు ప్రసవ గండం

- కిటుముల పంచాయతీలో రహదారి సౌకర్యం లేక గర్భిణీకి కాలినడకన కష్టాలు

- బలపం పంచాయతీలో రహదారి సౌకర్యం లేక డోలి మోతతో నిండు గర్భిణీని కోరుకొండ ఆసుపత్రికి తరలింపు

- స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పైబడినా డేంజర్ లోనే మారుమూల గిరి గర్భిణీలు

విశాలాంధ్ర-చింతపల్లి : మన్యంలోని మారుమూల గిరి గర్భిణీలకు ప్రసవం గండంగా తయారయింది. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం కిటుముల పంచాయతీ సికాయ బంధ, గ్రామానికి చెందిన గర్భిణీ ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతుండగా రహదారి సౌకర్యం లేని ఆ గ్రామానికి ఫోన్ చేసిన అంబులెన్స్ రాలేని పరిస్థితి. దీంతో చేసేదేమీ లేక గర్భిణి ప్రసవ వేదనతో కుటుంబ సభ్యులు, స్థానిక మహిళల సహాయంతో అంబులెన్స్ ఉన్న స్థలం వరకు కాలినడకన ప్రయాణించింది. అలాగే బలపం పంచాయితీ కుడుముల, సుర్తు పల్లి నుండి కోరుకొండ వరకు ఎనిమిది కిలోమీటర్లు రహదారి సౌకర్యం లేక నిండు గర్భిణిని డోలిమోత తో కోరుకొండ ఆసుపత్రికి తరలించారు. ఇటువంటి పరిస్థితులలో సికాయ బంధ కి చెందిన గర్భిణి అంబులెన్స్ ఆసుపత్రికి చేరేలోపే ప్రసవించింది. అంబులెన్స్ లో ఉన్న సిబ్బంది ఆమెకు అంబులెన్స్ లోనే సుఖ ప్రసాదం నిర్వహించారు. తల్లి బిడ్డ సురక్షితంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్ళు పూర్తి అయినప్పటికీ నేటికీ మన్యంలో డోలి మోతలు తప్పని పరిస్థితి. మన్య ప్రాంతంలో గర్భిణీల సౌకర్యార్థం ఎన్నో పథకాలు అమలు పరుస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ మన్య ప్రాంతంలో నేటికీ డోలి

మోతలు, అంబులెన్స్ లోనే ప్రసవాలు జరుగుతున్న పరిస్థితిని చూస్తుండడం సిగ్గుచేటు.

ఇప్పటికైనా అల్లూరి ఏజెన్సీలో రహదారి సౌకర్యం లేక గిరిజనలు పడుతున్న అవస్థలు చూసి సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గిరిజన మారుమూల గ్రామాలకు రహదారి, వంతెనల సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.